క్లుప్తంగా

ఆలయాల పునఃనిర్మాణ పనులకు భూమిపూజ



యాచారం: భూమిపూజ చేస్తున్న సర్పంచ్ రాజశేఖర్‌రెడ్డి

యాచారం: మండల పరిధిలోని కుర్మిద్ద గ్రామంలో సత్యనారాయణస్వామి దేవాలయ పునఃనిర్మాణానికి గురువారం భూమిపూజ నిర్వహించారు. గ్రామంలో ఉన్న పూరాతన ఆలయాన్ని కూల్చేసి నూతన దేవాలయాన్ని నిర్మించడానికి గ్రామస్తులు తీర్మానం చేశారు. అందులో భాగంగా పూజారి రాజేశ్వర్‌శర్మ ఆధ్వర్యంలో భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ మహేందర్, గ్రామ సర్పంచ్ రాజశేఖర్‌రెడ్డి, ఉప సర్పంచ్ నర్సింహ, దేవాలయ కమిటీ సభ్యులు శివశంకర్, రమేష్, మల్లేశ్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

ముర్తుజాపల్లి గ్రామంలో..

ఆమనగల్లు: ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని ముర్తుజపల్లి గ్రామంలో శ్రీ అంజనేయ స్వామి ఆలయ పునఃనిర్మాణ పనులకు గురువారం స్థానిక నాయకులు శంకుస్థాపన చేశారు. ఆంజనేయస్వామి ఆలయం శిథిలావస్థకు చేరడంతో నూతన ఆలయ నిర్మాణానికి గ్రామస్తులు విరాళాలు వేసుకుని ఆలయ పునఃనిర్మాణం చేపడుతున్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ విక్రంరెడ్డి, స్థానిక నాయకులు కర్నాటి కొండల్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్రీడారంగానికి నిధులు కేటాయించాలి

పీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్



విజేత జట్టు సభ్యులను సన్మానిస్తున్న శ్రీనివాస్‌గౌడ్ తదితరులు

కడ్తాల్: క్రీడారంగానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక మొత్తంలో నిధులు కేటాయించాలని పీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్ కోరారు. మండల పరిధిలోని మైసిగండి గ్రామంలో నెలరోజులుగా కొనసాగుతున్న వాలీబాల్ పోటీలు గురువారం ముగిశాయి. ముగింపు కార్యక్రమానికి హాజరైన శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ.. ప్రతి పల్లెలో క్రీడలకు ప్రత్యేక ఆటస్థలాలు కేటాయించాలని కోరారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. అనంతరం వాలీబాల్ పోటీల్లో విజేతగా నిలిచిన అభిషేక్ జట్టుకు సర్పంచ్ తులసీరాం నాయక్ రూ.15 వేలు, రన్నరప్‌గా నిలచిన ఉమేశ్ టీంకు పీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్ రూ.11 వేలు అందించారు. విన్నర్, రన్నరప్ జట్లకు కప్‌లు, షీల్డ్‌లు, మెమెంటోలను స్థానిక నాయకుడు రాందాస్ నాయక్ అందజేశారు. టోర్నీ నిర్వాహకులు ధన్‌రాజ్, ఉపసర్పంచ్ రాజారామ్‌నాయక్, నాయకులు రెడ్యానాయక్, హీరాసింగ్, భోని శంకర్, స్టాలిన్ కిషన్, లాలా, గోపాల్, శ్రీను, క్రీడాకారులు ఉన్నారు.

కళాకారులకు ఆర్థికసాయం

తలకొండపల్లి: అంతరించి పోతున్న కళలకు పూర్వవైభవం తీసుకురావడానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అన్నారు. తలకొండపల్లి మండలం జూలపల్లి గ్రామంలో చెన్నకేశవస్వామి వీధి నాటకం నిర్వహణ కోసం కళాకారులకు గురువారం రాఘవేందర్‌రెడ్డి రూ.20 వేలు ఆర్థికసాయం అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు విజయ్‌కుమార్ రెడ్డి, కళాకారులు పాల్గొన్నారు. అదేవిధంగా కళాకారులకు జూలపల్లి గ్రామానికి చెందిన విజయ్‌కుమార్‌రెడ్డి రూ.10 వేలు ఆర్థికసాయం అందించారు. స్థానిక నాయకులు శ్రీధర్, అశోక్, మణికంఠ, వెంకటేశ్, బాలకృష్ణ, సంజీవ, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

5వ వార్డులో కంటివెలుగు శిబిరం



కంటివెలుగు శిబిరాన్ని ప్రారంభించిన రాంపాల్‌నాయక్

ఆమనగల్లు: కంటి వెలుగు శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమనగల్లు మున్సిపల్ చైర్మన్ రాంపాల్‌నాయక్ అన్నారు. పట్టణంలోని 5వ వార్డులో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని గురువారం కౌన్సిలర్ జ్యోతితో కలిసి ఆయన ప్రారంభించారు. ప్రతిఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అవసరమైనవారికి కళ్లద్దాలు, మందులు పంపిణీ చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ దుర్గయ్య, కౌన్సిలర్‌లు చెన్నకేశవులు, శ్రీధర్, నాయకులు నర్సింహ, జంతుక జానయ్య, డా.పరీక్షిత్ నరేందర్, మంజులాదేవి, తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బడిబాటను విజయవంతం చేద్దాం



కడ్తాల్: సమావేశంలో మాట్లాడుతున్న సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారెడ్డి

- ఉపాధ్యాయులతో ప్రజాప్రతినిధుల సమావేశం
- ప్రభుత్వ పాఠశాలల్లోని వసతులను వివరించాలని సూచన

కడ్తాల్: రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతోందని సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారెడ్డి అన్నారు. గురువారం కడ్తాల్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో లక్ష్మీనర్సింహారెడ్డి అధ్యక్షతన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం రూ.7500 కోట్లతో మనఊరు–మన బడి కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పిస్తోందన్నారు. ఈనెల 3వ తేదీ నుంచి 17వ తేదీ వరకు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించి బడీడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేరే విధంగా ఉపాధ్యాయులు కృషిచేయాలని కోరారు. నోడల్ అధికారి జంగయ్య, వైస్ ఎంపీపీ ఆనంద్, ఎంపీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, ఉపసర్పంచ్ రామకృష్ణ, హెచ్‌ఎంలు విజయ, యాదయ్య, అరుణ, జంగయ్య, వార్డు సభ్యులు భిక్షపతి, ఎస్‌ఎంసీ చైర్మన్లు జగన్, చందర్, బాబు, ఉపాధ్యాయులు చంద్రమోహన్, రాథాకృష్ణారెడ్డి, జనార్దన్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, మల్లయ్య, కార్యదర్శి రాఘవేందర్, ఆశ, అంగన్‌వాడీ ఉపాధ్యాయులు, సిబ్బంది ఉన్నారు.

బడీడు పిల్లలను బడిలో చేర్పిద్దాం..

యాచారం: జూన్ 3 నుంచి 17 వరకు నిర్వహించే ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని బొల్లిగుట్టతండాలో ఉపాధ్యాయులు, గ్రామస్తులు తీర్మానించారు. గ్రామంలో పాఠశాల హెచ్‌ఎం నర్సింహ ఆధ్వర్యంలో గురువారం గ్రామస్తులు, విద్యార్థుల తల్లితండ్రులు సమావేశమయ్యారు. 3 నుంచి జరిగే బడిబాట కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ఇంటింటికి తిరిగి బడీడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించే విధంగా కృషిచేద్దామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందే పుస్తకాలు, దుస్తులు, మధ్యాహ్న భోజనం వంటి సౌకర్యాలపై చిన్నారుల తల్లిదండ్రులకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డుసభ్యులు గోపాల్‌నాయక్, బుచ్చమ్మ, పాఠశాల చైర్మన్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ



ఆమనగల్లు: చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

ఆమనగల్లు: నియోజకవర్గ పరిధిలోని వెల్దండ మండలం పెద్దాపూర్‌కు చెందిన చంద్రారెడ్డికి ముఖ్యమంత్రి సహాయనిధి కింద రూ.2.50 లక్షలు, ఆమనగల్లు మండలం కోనాపూర్‌కు చెందిన రామకృష్ణకు రూ.50వేలు, మాడ్గుల మండలం సుద్దపల్లికి చెందిన శ్రీనుకు రూ.60వేలు, ఆర్కపల్లికి చెందిన నర్సింహకు రూ.44వేలు మంజూరయ్యాయి. హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ నివాసంలో గురువారం లబ్ధిదారులకు సంబంధిత చెక్కులను పంపిణీ చేశారు. పేదలకు అండగా ఉంటామన్నారు. ఆమనగల్లు మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు జీఎల్‌ఎన్‌రెడ్డి, మాడ్గుల వైస్ ఎంపీపీ శంకర్‌నాయక్, మండల టీఆర్‌ఎస్ అధ్యక్షుడు జైపాల్‌రెడ్డి, సర్పంచ్‌లు యాదిరెడ్డి, సాయికుమార్, నాయకులు పాల్గొన్నారు.

పేదలకు అండగా బీఆర్‌ఎస్..

మంచాల: పేదలకు బీఆర్‌ఎస్ ప్రభుత్వం అండగా నిలుస్తోందని జాపాల ఉపసర్పంచ్ మల్లప్ప అన్నారు. మండల పరిధిలోని జాపాలకు చెందిన సొప్పరి లింగంకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ రూ.60వేల చెక్కును గురువారం మల్లప్ప అందజేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు చంద్రకాంత్, నర్సింహ, మల్లేశ్, బుగ్గరాములు, మల్లయ్య, భాస్కర్ గౌడ్, బాలరాజ్, యాదయ్య, పాండు, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

మాసబ్ చెరువు పరిరక్షణ సమితి కార్యవర్గం



మున్సిపల్ చైర్‌పర్సన్ అనురాధకు వినతిపత్రం అందజేస్తున్న సభ్యులు

తుర్కయంజాల్: తుర్కయంజాల్‌లో గురువారం నిర్వహించిన సమావేశంలో మాసబ్ చెరువు పరిరక్షణ సమితి నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బచ్చిగళ్ల రమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మహేందర్ రెడ్డి, కోశాధికారి ఐలయ్య, ముఖ్య సలహాదారుడు అరుణ్‌కుమార్, ఉపాధ్యక్షులుగా యాదిరెడ్డి, కళ్యాణ్‌నాయక్, సునీల్, కిషన్, గోపాల్‌రెడ్డి, కార్యదర్శులుగా విజయానందరెడ్డి, బాబు, రాజిరెడ్డి, మహేందర్‌రెడ్డి, కార్యనిర్వాహక కార్యదర్శులు ఉపేందర్, కుమార్, సత్యనారాయణ, వీరేశం, అధికార ప్రతినిధులుగా వంశీధర్‌రెడ్డి, అజయ్‌గౌడ్, శివకుమార్, సత్యనారాయణ, సలహాదారులుగా ధన్‌రాజ్‌గౌడ్, చిన్నయ్య, కార్యవర్గ సభ్యులుగా దర్శన్, ధన్‌రాజ్, మంగమ్మ, రవీందర్‌రెడ్డి, గౌతమ్‌రెడ్డి, నర్సింహగౌడ్, యాదయ్య, వినోద్, మహేష్‌గౌడ్, ఆశీర్వాదం, శ్రీకాంత్‌ను ఎన్నుకున్నారు. మాసబ్ చెరువు పరిరక్షణకు కలిసికట్టుగా పనిచేస్తామని సభ్యులు తెలిపారు.

చెరువును పరిరక్షించండి..

తుర్కయంజాల్: మాసబ్ చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్న వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కౌన్సిల్‌లో వెంటనే తీర్మానం చేయాలని మాసబ్ చెరువు పరిరక్షణ సమితి అధ్యక్షుడు బచ్చిగళ్ల రమేష్ కోరారు. ఈమేరకు గురువారం మున్సిపల్ చైర్‌పర్సన్ మల్‌రెడ్డి అనురాధ, మున్సిపల్ కమిషనర్ సాబేర్ అలీని కలిసి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నర్సింహగౌడ్, వంశీధర్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి,ఉపేందర్, కిషన్, అజయ్‌గౌడ్ పాల్గొన్నారు.

ఉత్సవాలను విజయవంతం చేయండి

- ఎంపీపీ అనిత

ఆమనగల్లు: తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని ఎంపీపీ అనిత విజయ్ కోరారు. ఆమనగల్లు మండల పరిషత్ కార్యాలయ సమావేశపు హాలులో గురువారం ఉత్సవాలపై ప్రజాప్రతినిధులు, అధికారులతో ఎంపీపీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈనెల 2 నుంచి నిర్వహించే దశాబ్ది ఉత్సవాల్లో ప్రతిఒక్కరూ పాల్గొనాలని కోరారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని కోరారు. సమావేశంలో ఎంపీడీఓ ఫారూక్ హుస్సేన్, ఎంఈఓ సర్దార్‌నాయక్, డీటీ నారాయణరెడ్డి, ఎంపీటీసీలు కుమార్, సరిత పంతునాయక్, సర్పంచ్‌లు అమర్‌సింగ్, మంజుల, సోన శ్రీనునాయక్, లక్ష్మణ్, శోభ తదితరులు పాల్గొన్నారు.

వేడుకలకు తరలిరండి..

ఇబ్రహీంపట్నం: అన్నదాతలకు ఆత్మబంధువు సీఎం కేసీఆర్ అని ఇబ్రహీంపట్నం మండల రైతు బంధు అధ్యక్షుడు, ఉత్తమ రైతు అవార్డు గ్రహీత మొద్దు అంజిరెడ్డి అన్నారు. గురువారం ఇబ్రహీంపట్నంలో ఆయన మాట్లాడుతూ.. దశాబ్ది ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలన్నారు. ఇందులో భాగంగా శనివారం రైతు ఉత్సవాలను నిర్వహించాలన్నారు. రైతు బంధు, రైతు బీమా, పంటల బీమా, సబ్సిడీ ఎరువులు, విత్తనాలు, రుణామాఫీ, పంటలకు గిట్టుబాటు ధరలు, రాయితీపై వ్యవసాయ యంత్ర పరికరాలు, వ్యవసాయరంగానికి 24 గంటల విద్యుత్ పంపిణీ తదితర పథకాలను రైతులకు వివరించాలన్నారు. మండలంలోని అన్ని గ్రామాల నుంచి ఎడ్లబండ్లు, ట్రాక్టర్లు, బైక్ ర్యాలీతో రైతులు పెద్దసంఖ్యలో ఉప్పరిగూడలో నిర్వహించే రైతు ఉత్సవ వేడుకలకు హాజరుకావాలన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ అనిత

చైర్‌పర్సన్ సమీక్ష..

తుర్కయంజాల్: తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలపై రాగన్నగూడలోని వార్డు కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మల్‌రెడ్డి అనురాధ అధ్యక్షతన గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. జూన్ 2 నుంచి 22వ తేదీ వరకు నిర్వహించనున్న కార్యక్రమాలకు నోడల్ అధికారులను నియమించామని, ప్రభుత్వ ఆదేశాల మేరకు పలు కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. వేడుకల్లో అందరినీ భాగస్వాములను చేయాలన్నారు. కమిషనర్ సాబేర్ అలీ, డీఈ సత్యనారాయణ, మేనేజర్ బాలరాజు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

- పీఆర్టీయూ మండల అధ్యక్షుడు పరమేశ్

ఇబ్రహీంపట్నం: ప్రభుత్వ పాఠశాలల్లో ఈ యేడాది పదో తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఇబ్రహీంపట్నంలో గురువారం ప్రతిభా పురస్కార సత్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. పీఆర్టీయూ మండల అధ్యక్షుడు వర్కల పరమేశ్ ఆధ్వర్యంలో మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో 9.5పైన గ్రేడ్ పాయింట్లు సాధించిన, ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన 30 మంది విద్యార్థులను, వారి తల్లిదండ్రులను సన్మానించారు. కెరీర్ గైడెన్స్‌పై అవగాహన కల్పించారు. ప్రభుత్వ పాఠశాల్లోనే నాణ్యమైన విద్య లభిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు గోవర్దన్ యాదవ్, పంచాయతీరాజ్ మండల ఏఈ ఇంద్రసేనారెడ్డి, మండల నోడల్ ఆఫీసర్ గోవర్ధన్, పీఆర్టీయూ సంఘం నాయకులు రాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేష్, రాధాకృష్ణ, శాస్త్రీ, పాండురంగం, వెంకట్‌రెడ్డి, బీరప్ప, చంద్రశేఖర్, ఆనంద్, హరిప్రసాద్, బాలకృష్ణ పాల్గొన్నారు.



విద్యార్థినిని సన్మానిస్తున్న పీఆర్టీయూ సంఘం నాయకులు

ప్లాట్ల డాక్యుమెంట్లు చోరీచేసి తాకట్టు

- వనస్థలిపురం పోలీసుల అదుపులో నిందితులు

హస్తినాపురం: ఇంట్లో దాచిన ప్లాట్ల డాక్యుమెంట్లను చోరీ చేసి వాటిని తాకట్టుపెట్టిన నలుగురిని వనస్థలిపురం పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. వనస్థలిపురం ఇన్‌స్పెక్టర్ జలేందర్ రెడ్డి సమాచారం మేరకు... సచివాలయనగర్ కాలనీకి చెందిన రామకృష్ణారావు ఆస్ట్రేలియాలో స్థిరపడిన తన ముగ్గురు పిల్లల పేరుమీద మూడు ప్లాట్లు కొనుగోలు చేసి ఆ డాక్యుమెంట్లను ఇంట్లో దాచిపెట్టారు. 2015లో తన ఇంటి కింది పోర్షన్‌లో నాగ చక్రవర్తి అనే వ్యక్తిని ఉంచి వారి ఆస్తులు, ఇంటిని చూడమని చెప్పి రామకృష్ణారావు, తన భార్యతో కలిసి తన పిల్లల దగ్గరకు ఆస్ట్రేలియాకు వెళ్లిపోయారు. గత సంవత్సరం ఆగస్టులో తిరిగి వచ్చిన రామకృష్ణారావు తన ఇంట్లో ఉన్న ప్లాట్ల డాక్యుమెంట్లు కనిపించకపోవడంతో నాగచక్రవర్తిని నిలదీశారు. అతను చేసిన తప్పును ఒప్పుకోకపోవడంతో గత సంవత్సరం ఆగస్టు 8న వనస్థలిపురం పోలీస్‌స్టేషన్‌లో నాగ చక్రవర్తిపై ఫిర్యాదు చేశారు. విచారణ చేపట్టిన పోలీసులకు.. ఏప్రిల్‌లో సందీప్, రాజులు రామకృష్ణకు ఫోన్ చేసి అల్వాల్ ప్లాట్లకు సంబంధించి ఒరిజినల్ సేల్‌డీడ్ డాక్యుమెంట్లు తమ దగ్గరే ఉన్నాయని తనకు డబ్బులు ఇస్తే అవి ఇస్తానని బెదిరించాడు. ఈ విషయాన్ని పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వారిని అదుపులోకి తీసుకుని విచారించగా బాలకృష్ణ అనే వ్యక్తి దగ్గర డాక్యుమెంట్లు ఉన్నాయని అతను రూ. 15 లక్షలకు కొన్నాడని, రూ. 20 లక్షలు ఇచ్చి తమని ఎంతకైనా అమ్ముకోమన్నాడని అందుకు రాజు,సందీప్‌లు ఆశపడి ప్లాటు చూడటానికి వచ్చి చుట్టు పక్కల వారితో ఆ ప్లాట్ తమదని చెప్పారన్నారు. బాలకృష్ణను అదుపులోకి తీసుకొని విచారించగా నాగచక్రవర్తి తనకు 2015లో రామకృష్ణారావు ఆస్ట్రేలియా వెళ్లగానే అతని ఇంట్లో డాక్యుమెంట్లు దొంగలించి నాకు రెండున్నర లక్షల రూపాయలకు అమ్మినట్లు ఒప్పుకున్నాడు. తర్వాత బాలకృష్ణ ఒక డాక్యుమెంట్‌ను హరీష్ అనే వ్యక్తికి 11 లక్షల రూపాయలు ఇవ్వవలిసి ఉండగా జమానత్ కోసం డాక్యుమెంట్‌ను తన అన్న రమేశ్ పేరున రిజిస్ట్రేషన్ చేసి మరలా హరిష్ పేరుపైన రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్లు పోలీసులు తెలిపారు. నాగ చక్రవర్తి(40), బి.బాలకృష్ణ(44), ఎం.బీరప్ప అలియాస్ రాజు(44), సందీప్(24)లను అరెస్ట్ చేశారు. వారి నుంచి డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

ఉత్సవాలకు కార్యాలయాలు ముస్తాబు



విద్యుత్ దీపాల వెలుగులో మండల పరిషత్ కార్యాలయం

ఇబ్రహీంపట్నం: తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ, దశాబ్ది ఉత్సవాల కోసం ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. శుక్రవారం రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకోని పలు ప్రభుత్వ కార్యాలయాలను విద్యుత్ దీపాలతో ముస్తాబు చేశారు. శుక్రవారం నుంచి ఈనెల 22 వరకు నిర్వహించే దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అధికారులను, ప్రజాప్రతినిధులను సమాయత్తం చేశారు. అందుకు అనుగుణంగా ప్రభుత్వ కార్యాలయాలను ముస్తాబు చేశారు. వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ప్రజలను భాగస్వాములను చేస్తూ రోజుకో కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. పట్నంలోని చెరువు కట్టపై ఉన్న అమరవీరుల స్తూపం వద్ద ప్రజాప్రతినిధులు నివాళి అర్పించేందుకు ఏర్పాట్లు చేశారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయాన్ని ముస్తాబు చేశారు.

పెండింగ్ పనులను పూర్తిచేయండి

- ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి
- ఇంద్రప్రస్థకాలనీలో పర్యటన

హస్తినాపురం: ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల పరిష్కారం కోసం తన శాయశక్తులా కృషి చేస్తానని, అన్ని ప్రాంతాలలో ప్రజలకు మౌలిక వసతులు కల్పించేందుకు అన్ని విధాలా చర్యలు తీసుకుంటామని ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. గురువారం హస్తినాపురం డివిజన్ పరిధిలోని ఇంద్రప్రస్థకాలనీ ఫేజ్–2లో కాలనీ వాసులతో కలిసి ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ... కాలనీలో మిగిలిపోయిన రోడ్డు నిర్మాణం చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని, పార్కులో ఎండిపోయిన బోర్‌కు మరమ్మతులు చేయిస్తామని అన్నారు. అనంతరం కాలనీవాసులతో కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాలనీలో వార్డు కార్యాలయం ఏర్పాటు విషయంలో గందరగోళం నెలకొన్న విషయం అందరికీ తెలిసిందేనని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం వార్డు కార్యాలయాలు ఏర్పాటు చేస్తున్నామని దేవిరెడ్డి అన్నారు. వార్డు కార్యాలయంలో 11 విభాగాలకు చెందిన అధికారులు అందుబాటులో ఉంటారని, ప్రతి చిన్న సమస్య కోసం మున్సిపల్ కార్యాలయం చుట్టూ తిరగకుండా వార్డు కార్యాలయాలలోనే సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. తాత్కాలికంగానే ఇంద్రప్రస్థకాలనీలో వార్డు కార్యాలయం ఏర్పాటు చేశామని కొన్ని నెలల తర్వాత అనువైన ప్రదేశంలోకి తరలించనున్నట్లు ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి హామీ యిచ్చారు. వార్డు కార్యాలయాన్ని మొదటి అంతస్తులో ఏర్పాటు చేశామని అధికారులు రావడానికి వెనుకవైపు నుంచి మరొక గేటు ఏర్పాటు చేస్తామని, కాలనీవాసులు యోగా ఇతర కార్యక్రమాలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. వార్డు కార్యాలయం ఏర్పాటు విషయంలో ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని... ఎల్లప్పుడు తాను కాలనీ వాసులకు అండగా ఉంటానని ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి హామీ యిచ్చారు. కాలనీల్లో సమస్యల పరిష్కారానికి నిధులు మంజూరు చేస్తామన్నారు. నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ హస్తినాపురం డివిజన్ అధ్యక్షుడు ఆండోజు సత్యంచారి, నాయకులు ముద్ద కళ్యాణ్, శ్రీనివాస్ నాయక్, రఘుమారెడ్డి, నాగిరెడ్డి, చారి, రవీందర్, కాలనీ నేతలు దామోదర్‌రెడ్డి, మోహన్‌గౌడ్, అంజన్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వేసవి దుక్కులతో.. అనేక లాభాలు

- సేంద్రియ ఎరువులే వాడాలి
- భూసార పరీక్షలు, విత్తన ఎంపిక ప్రధానం
- సహాయ వ్యవసాయ సంచాలకులు సుజాత

మహేశ్వరం: మరి కొన్ని రోజుల్లో వర్షాకాలం సాగు పనులు ప్రారంభం కానున్నాయి. ఇప్పటి నుంచే రైతులు ప్రణాళిక బద్ధంగా సాగుకు సిద్ధమైతే మంచి దిగుబడులు సాధించవచ్చని మహేశ్వరం సహాయ వ్యవసాయ సంచాలకులు(ఏడీఏ), వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు రైతులకు సూచిస్తున్నారు. తొలకరి నెల ముందు సాగుకు సన్నద్ధమైతే ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. పంట సాగు ఖర్చు అంచనా రూపొందించుకోవాలని సూచిస్తున్నారు. సాగు విస్తీర్ణం మేరకు విత్తనాలు, కూలీలు, ఎరువులు కొనుగోలు వ్యయాన్ని సమకూర్చుకుంటే ఇబ్బందులు ఉండవన్నారు.

వేసవి దుక్కులు కీలకం

వర్షకాలం సాగుకు ముందు నుంచి పొలాలను చదును దుక్కి దున్నాలి. తొలకరికి ముందే విత్తు కొవడానికి సిద్ధం చేసుకోవాలి. పంటల కోతల అనంతరం భూమిని వృథాగా వదిలేయకుండా లోతుగా దుక్కి దున్నితే పంటలను ఆశించే చీడ పురుగులను నివారించ వచ్చు. అంతేకాకుండా వర్షాలు కురిస్తే నీరు భూమి లోపలి వరకు చేరుతుంది. మొదటి సారి దుక్కి దున్నిన తర్వాత రెండో సారి దున్నే ముందు పశువుల ఎరువు, వర్మీ కంపోస్టు లేదా చెరువు మట్టిని పొలంలో వెదజల్లడం ద్వారా మంచి దిగుబడి సామర్థ్యం పెరుగుతుంది.

మూడు రకాలుగా దుక్కులు

వేసవి దుక్కులను లోతుగా, వాలుకు అడ్డంగా దున్నుకోవాలి. వాలుకు అడ్డంగా దున్నుకోవడం వల్ల వాన నీరు భూమిలోకి ఇంకేందుకు అనుకూల పరిస్థితి ఏర్పడుతుంది. భూమి కూడా ఎక్కువ తేమను గ్రహిస్తుంది. నీటి నిల్వ సామర్థ్యం పెరుగుతుంది. వేసవి దుక్కులకు ముందు పొలంలో గొర్రెలు, పశువుల మందలు తోలడం వల్ల వాటి విసర్జక వ్యర్థాలు సేంద్రియ ఎరువుగా మారి భూమిలోకి చేరుతాయి. భూసార అభివృద్ధికి తోడ్పాడుతాయి. గత పంటకు సంబంధించిన ఆకులు, మొదళ్లు, చెత్తాచెదారం నేల పొరల్లో కలిసిపోయి ఎరువుగా మారుతాయి. రాబోయే పంటకు కావాల్సిన పోషక పదార్థాలను అందిస్తాయి.



సాగుకు పొలాన్ని సిద్ధం చేసిన రైతు

పత్తి, వరి మొదళ్లను భూమిలో కలపడం

ప్రతి సంవత్సరం పత్తి దిగుబడి అనంతరం రైతులు పత్తి మొదళ్లను కోసి తగులబెడుతుంటారు. పత్తి మొదళ్లు వృథా పోకుండా భూమిలో తేమ ఉన్నప్పుడు రోట వేటర్‌తో కలియ దున్నాలి. ఇలా చేయడం వల్ల భూసారం పెరగడమే కాకుండా రసాయన ఎరువులు వాడకం తగ్గించవచ్చు. అలాగే వరి పంటను కోసిన తర్వాత వరి మొదళ్లను భూమిలో కలిపేసి దున్నాలి.

భూసార పరీక్షలు చేయించాలి

భూ సారం తెలుసుకునేందుకు ప్రతి రైతు భూసార పరీక్షలు చేయించాలి. భూసారం ఎంత ఉంది, ఎలాంటి విత్తనాలు ఎంచుకోవాలి, ఎంత మోతాదు ఎరువులు వాడాలి అనే విషయాలు గ్రహించేందుకు ఈ పరీక్షలు కీలకం కానున్నాయి. అధిక దిగుబడికి పోటీ పడి నష్టాలు కొని తెచ్చుకోవడం కంటే రైతులు భూసార పరీక్షలు చేయించి విలువలు తెలుసుకొని కాలానుగుణంగా సాగుతీరు మార్చుకోవడం వలన మంచి ఫలితాలు సాధించవచ్చు. ఇసుక నేలలు, ఒండ్రు నేలలు, రేగడి నేలలు, బంక మట్టి నేలలు, నీరు నిలిచే నేలలు తదితర నేలలకు అనుగుణంగా విత్తనం విత్తు కోవడంతో ఆశించిన దిగుబడి సాధించవచ్చు. రైతులు మూడు పంటలకోకసారి భూసార పరీక్షలు చేయించాలి.

నాణ్యమైన విత్తనాలు

సాగులో విత్తనాల ఎంపిక ప్రధానం. పలు రకాల కంపెనీల విత్తనాలు మార్కెట్లో అందుబాటులో సిద్ధంగా ఉంచుతున్నాయి. ఆయా కంపెనీల డీలర్లు రైతులను ఆకట్టుకునేల ప్రచారం చేస్తున్నారు. దీంతో ఏ కంపెనీ నాణ్యమైన విత్తనాలను అందిస్తుందనే విషయంలో రైతులకు అవగాహన లేకుండా పోతోంది. ప్రతి సంవత్సరం ఏదో ఒక కంపెనీ విత్తనాలను వేసుకునేంటే నాణ్యమైన విత్తనాలను రైతులే సిద్ధం చేసుకోవాలి.

సేంద్రియ ఎరువుల వాడకం

సేంద్రియ ఎరువులు నేలల్లో కేళ్లి ఖనిజ పొరల్లో అభివృద్ధి చెంది పంటకు అవసరమైన స్థూల, సూక్ష్మ పోషకాలను పంటలకు అందిస్తాయి. నేల రసాయనిక, భౌతిక, జీవ గుణాలపై ప్రభావం చూపి నేల సత్తువ, ఉత్పాదక శక్తిని పెంచుతాయి. పశువుల ఎరువులు, కోళ్లు, గొర్రెలు, మేకల, వాన పాముల ఎరువులను ఎకరానికి సుమారు 2నుంచి4 టన్నుల వరకు వాడవచ్చు. విత్తడానికి 20–25 రోజుల ముందే సేంద్రియ పదార్థం వాడడం వల్ల భూమి గట్టిపడకుండా వదులుగా ఉంటుంది. నీరు బాగా ఇంకటం వల్ల తేమ గణనీయంగా పెరిగి విత్తనం బాగా మొలకెత్తుతుంది.